

# సూర్య

దినపత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

బుధవారం,23 జులై 2025

8 పేజీలు

## కూటమి ప్రభుత్వ పాలనపై

# ప్రజల్లో సంతృప్తి

**- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సుభాష్**



**రామచంద్రపురం రూరల్,మేజర్న్యూస్ :** కూటమి ఏడాది పాలనపై ప్రజలు సంతృప్తితో ఉన్నారని, సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తుందని, ప్రజలు మెచ్చే విధంగా రాష్ట్రంలో చంద్రన్న నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పాలన కొనసాగుతుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు.సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంత్రి సుభాష్ భీమక్రొసుపాలెం, ఉండూరు గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని మై టిడిపి యాప్‌లో పొందుపరిచారు. తొలుత భారత రాజ్యాంగ నిర్మాతడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఇంటింటా ప్రచారం చేస్తూ సమీపంలో ఉన్న అంగన్వాడి సెంటర్‌కు వెళ్లి అక్కడ పిల్లలకు అందిస్తున్న చదువు,సౌకర్యాలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా మంత్రిసుభాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనపై

- తరువాయి 2లో..

## సంక్షేమ పథకాల అమలుతో ఆర్థిక తోడ్పటు అందించడమే

# కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- శాసనసభ్యులు వనమాడి కొండబాబు**

**కాకినాడ,మేజర్న్యూస్ :** ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాల అమలు చేసి ఆర్థిక తోడ్పటు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కాకినాడ సిటీశాసనసభ్యులు వనమాడికొండబాబు పేర్కొన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక 4వ డివిజన్ నందు నేరుగా ప్రజల వద్దకు వెళ్ళి కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా అమలుచేసిన సంక్షేమ పథకాలు గురించి వివరించారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాల అమలు చేస్తూ, ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం జరుగుతుందని, తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వృద్ధులు, వితంతువులకు 4 వేలు,దివ్యాంగులకు 6వేలు, పూర్తి వైకల్యం ఉన్నవారికి 15 వేలు, దీపం పథకం ద్వారా ప్రతి ఒక్కరికి ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించడం జరుగుతుందని,



ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాల అమలు చేసి ఆర్థికంగా తోడ్పటుఅందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కొండబాబు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వడిసెల దాలమ్మ,మల్లిపూడి కుమార్, గంజాం నమశ్శివాయ, పోతుల శ్రీనివాసరావు, దిలీప్ కుమార్ సదనాని,ఆడదా సత్య శ్రీనివాస్, ఆలమూరి మురళీకృష్ణ, వానపల్లిపోలీస్,మాదారపు శ్రీనివాస రావు,కెంగం హరిరామప్రసాద్, రాజు పరిమళ, వడిసెల వెంకటరమణ, మాదారపు లక్ష్మీనారాయణ, వనమిశెట్టి సుబ్బారావు, కంది శ్రీధర్ పాల్గొన్నారు.

## శ్రీ మరిడమ్మ అమ్మవారి

# దేవస్థానం వద్ద అన్నదానం

**-ప్రారంభించిన డిసిసిబి ఛైర్మన్ తుమ్మల,ఎమ్మెల్యే రాజప్ప**



2లో..

# ప్రణాళికా ప్రకారం ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ,హాకీ టోర్నమెంట్‌ల నిర్వహణ

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్**


**కాకినాడ,మేజర్న్యూస్ :** ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ,హాకీ టోర్నమెంట్‌ల నిర్వహణకు అధికారులు ప్రణాళిక ప్రకారం పనిచేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ,హాకీ టోర్నమెంట్‌ల నిర్వహణపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. బారికేడింగ్, ట్రాఫిక్ నియంత్రణ, టాయిలెట్స్, లైటింగ్, పీఏ సిస్టం, సామ్యానాలు, ట్రాన్స్పోర్ట్, భోజన, వసతి సదుపాయాలు, తాగు నీరు, పారిశుద్ధ్యం వంటి అంశాలను రెవిన్యూ, రోడ్డు భవనాలు, ట్రాఫిక్, విద్యుత్తు, వైద్య ఆరోగ్యం, కాకినాడ నగర పలక సంస్థ, సమాచార పౌర సంబంధాలు, పౌరసరఫరాల శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ చర్చించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్

- తరువాయి 2లో..



# ఏజెన్సీలో గిరిజన విద్యాభివృద్ధికి కార్యాచరణ

**- ఐటీడీఏ పిఓ కట్టా సింహాచలం**





**రంపచోడవరం,మేజర్న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో ఒకకార్యచరణ ప్రకారం గిరిజన విద్యాభివృద్ధి చేయుటకు చర్యలు చేపట్టడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం తెలిపారు. స్థానిక ఐటీడీఏ సమావేశం హాలులో రంపచోడవరం,చింతూరు డివిజన్లకు సంబంధించి మండల విద్యాశాఖ అధికారులు, సహాయ గిరిజన సంక్షేమశాఖ అధికారులు, ఏకలవ్య, గురుకులాల ప్రిన్సిపాల్‌లు, ప్రధానోపాధ్యాయు లతో గిరిజన విద్యార్థులకు క్వాలిటీ విద్య అందించే విధంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, ఏజెన్సీ డీఈవో వై.మల్లేశ్వరరావు సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ రంపచోడవరం, చింతూరు డివిజన్ పరిధిలో ఉన్న గిరిజన విద్యార్థులు ఐఐటి, నీట్‌లో మెడికల్ సీట్లు, ఇంజనీరింగ్ సీట్ల కొరకు

- తరువాయి 2లో..

# కడియం నర్సరీల
# అభివృద్ధి ద్వారా పర్యాటక ప్రోత్సాహం

**పచ్చదనం,ఉపాధి రెండు లక్ష్యాలు**

**కడియం నర్సరీ రైతుల అభ్యున్నతికి కలెక్టర్ ప్రత్యేక దృష్టి - జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి**

**రాజమహేంద్రవరం,మేజర్న్యూస్:**కడియం ప్రాంతాన్నిపర్యాటకపటములో ప్రత్యేకంగా నిలపాలని,అభివృద్ధిచేపట్టి నర్సరీ రైతులకు మేలు చేయాలని తాను ఆకాంక్షిస్తున్నట్టు తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌ఛాంబర్ జరిగినసమీక్షసమావేశంలో పర్యాటక, హార్టికల్చర్, రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులతో పాటు కడియం నర్సరీ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, కడియం నర్సరీలు తూర్పు గోదావరి జిల్లాకు



ప్రత్యేకఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు. వాటిని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు పర్యాటక విధానంలో సమగ్రఅభివృద్ధి

- తరువాయి 2లో..

# అభివృద్ధి పనులపై ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ పి ప్రశాంతి సమీక్ష



రాజమహేంద్రవరం,:ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు అంచనాలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సీ) శ్రీమతి పి. ప్రశాంతి సూచించారు.మంగళవారం సాయంత్రం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి నగర పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల ప్రగతిపై డివిజన్ల వారీగా వివరాలను సమీక్షించారు. వివిధ దశలలో ఉన్న పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, నెల గట్టిదనాన్ని బట్టి సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. స్లమ్ ప్రాంతాల్లో పూర్తిగా సీసీ రహదారులే ఏర్పాటు చేయాలని సూచించారు. డ్రెయిన్ల నిర్మాణానికి సంబంధించిన టీడీఆర్ బాండ్లను దుర్వినియోగించే పరిస్థితి తలెత్తకూడదనీ స్పష్టం చేశారు.వర్షాకాలం నేపథ్యంలో వర్షపు నీరు రోడ్లపై నిలిచిపోకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా 17, 18, 19వ డివిజన్లలో మేజర్ డ్రెయిన్ నిర్మాణానికి క్షేత్రస్థాయిలో పరిశీలించి , అందుకు అనుగుణంగా అంచనాలు సిద్ధం చేయాలన్నారు.పుష్కర పనులలో భాగంగా చేపట్టిన రహదారులు వెడల్పు చేసే పనుల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు.

నగరంలో నూతనంగా అభివృద్ధి చేసిన పార్కులను స్థానిక సొసైటీలు, అపార్ట్మెంట్ అసోసియేషన్లకు అప్పగించడం ద్వారా వాటి నిర్వహణ మరింత సులభతరం అవుతుందని పేర్కొన్నారు.అలాగే ఇప్పటికే శంఖుస్థాపనలు చేసిన పనుల్లో జాప్యం లేకుండా చూడాలన్నారు. టెండర్లు పూర్తయిన పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఈ సమీక్షలో సూపరింటెండింగ్ ఇంజినీర్ కోటేశ్వరరావు, ఈఈలు మాధవి, రీటా, మదర్సా అలీ తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో గిరిజన విద్యాభివృద్ధికి కార్యచరణ

మొదటిపేజి తరువాయి

పోటీ పరీక్షల్లో మంచి మార్కులతో పాస్ అయ్యేవిధంగా కృషి చేయాలన్నారు. 11మండలాలలో 11టీములు విద్యాశాఖ అధికారుల తో ఏర్పాటుచేసి అన్నిమండలాలలో మౌలిక సదుపాయాలు, ఫర్నిచర్, ఒక్కొక్క పాఠశాలలో ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నది, అదేవిధంగా ఎంతమంది విద్యార్థులు ఉన్నది, ఎంతమంది కావలసి ఉన్నది ఒక నివేదికతయారుచేసి సమర్పించాలన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ప్రతిరోజు చెప్పిన పాఠాలు విద్యార్థులతో చదివించే బాధ్యత అయా పాఠశాలల ఉపాధ్యాయులపై ఉందనిఆయనఅన్నారు. ప్రస్తుతము 11 మండలాలలో ఒక్కొక్క పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నది అదేవిధంగా ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నది మండలాల వారిగా ఆయన ఆరా తీశారు. గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలలో, గురుకుల పాఠశాలలో, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రభుత్వ నిబంధన ప్రకారం మెనూ పక్కాగా అమలు చేయాలని ఆయన అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యార్థులు నూటికి నూరు శాతం పాస్ అయ్యే విధంగా సబ్జెక్టు టీచర్లు విద్యార్థులతో అర్థమయ్యే రీతిలో చదివించాలని ఆయన అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ గిరిజన సంక్షేమ శాఖ అధికారులు రామ తులసి, కృష్ణమోహన్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రవంతి, 11 మండలాల మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

## కడియం నర్సరీల అభివృద్ధి ద్వారా పర్యాటక ప్రోత్సాహం

మొదటిపేజి తరువాయి

అవసరమన్నా రు.బోటింగ్,స్టాల్స్,కాఫీ షాప్, కాటేజీలు , పాటింగ్ మిక్సర్ వ్యర్థాల నిర్వహణ, గ్రీన్ ఆర్గానిక్ వ్యర్థాల ఆధారంగా సేంద్రియ ఎరువుల తయారీ వంటి అనుబంధ కార్యకలాపాలు చేపట్టి ఆర్థికంగా నర్సరీ వ్యవసాయరంగాన్ని బలోపేతం చేయాలన్నారు.పట్టణ ప్రాంతాల్లో పచ్చదనం పెంపులో భాగంగా, రాజ మహేంద్రవరం ముఖ్య కూడళ్లలో మరియు రహదారి డివైడర్లలో మొక్కల సంరక్షణకు కడియం నర్సరీ అసోసియేషన్ ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఇదే సమయంలో గ్రీన్ ఆర్గానిక్ వ్యర్థాల నుంచి సేంద్రియ ఎరువులు తయారు చేసి భూసారాన్ని పెంచే చర్యలు చేపట్టడం వల్ల వాణిజ్యపరంగా రైతులకు ప్రయోజనం చేకూరుతుందని,ఆర్థికంగా కూడా వారిపై అదనపు ఆర్థిక భారం ఉండదని వివరించారు.

పర్యాటక కేంద్రంగా ఈ ప్రాంతాన్ని తీర్చి దిద్దే క్రమంలో మొదటి దశలో పొట్టిలంక నుంచి కడియపు లంక వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర 28 స్టాల్స్‌ను ప్రదర్శనతో పాటు విక్రయాలకు అనుగుణంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రతిపాదన కోసం లే అవుట్ సిద్ధం చేశామని, నర్సరీతో ముడిపడిన అనుబంధ రంగాలపై దృష్టి సారించి అభివృద్ధి జరగాలన్నారు. నర్సరీల పరిసరాల్లో కాటేజీలు ఏర్పాటు చేసి పర్యాటకులకు విడిది వసతి కల్పించడం, బోటింగ్‌కు ప్రత్యేక ఆర్చ్ నిర్మాణం, తదితర విషయాలపై కలెక్టర్ సమావేశం లో సమీక్షించారు.

ఆర్చ్ నిర్మాణానికి అవసరమైన వాస్తుశిల్పం, రూపకల్పన అంశాల్లో నిపుణుల సూచనలతో పర్యాటకుల అభిరుచికి అనుగుణంగా తీసుకోవాలని సూచించారు. ఈ విధంగా కడియం నర్సరీల అభివృద్ధి వల్ల పర్యాటకానికి తోడు నర్సరీ రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా నూతన మార్గాలు తెరుచు కుంటాయని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, ఏపీఎంఐపి పిడి ఏ. దుర్గేష్, జిల్లా హార్టికల్చర్ అధికారి ఎన్. మల్లికార్జున రావు, జిల్లా పర్యాటక అధికారి పి. వెంకటాచలం, కడియం తహసిల్దార్ ఎమ్. సునీల్ కుమార్, ఎంపీడీవో కె. రమేష్, ఎంపీపీ వెలుగు బంటి ప్రసాద్, కడియం నర్సరీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గోపి, నర్సరీ రైతు జమీల్ తదితరులు పాల్గొన్నారు.

## మోదుగగుంట వ్యాయామ ఉపాధ్యాయుడికి జిల్లా యోగ పోటీలలో డబుల్ గోల్డ్ మెడల్

తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్: భారత ప్రభుత్వ క్రీడల మంత్రిత్వ శాఖ ద్వారా గుర్తింపు పొందిన యోగాసన భారత్ వారి సహకారంతో యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ వారి ఉత్తర్వుల ననుసరించి యోగ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ పశ్చిమగోదావరి జిల్లా ఈనెల 20వ తేదీ ఆదివారం నాడు జిల్లా యోగాసనా పోటీలు భీమవరం బైపాస్ రోడ్డు భాష్యం స్కూల్ నందు జరిగాయి. ఈ పోటీలలో మోదుగ గుంట హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు బదుగు చంద్రశేఖర్ కి రెండు ఈవెంట్ల ప్రథమ స్థానం సాధించి డబుల్ గోల్డ్ మెడల్ సాధించారు. ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాస్ గ్రామ సర్పంచ్ కట్టా జానకి రామయ్య (సత్యవతి) పాఠశాల సిబ్బంది అభినందించారు.

## శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో టీడీపీ నేత 'లంకా'కు సత్కారం



ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్: స్థానిక శ్రీకృష్ణ యాదవ్ కళ్యాణ మండపంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షు లు లంకా సత్యనారాయణను శ్రీకృష్ణ యాదవ సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు. ఆయన పార్టీలో కార్యక ర్తలను అందర్నీ కలుపు కుంటూ పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేస్తున్నారని వారు అన్నారు.ఈ క్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షులు పాకనాటి శేషు, సీనియర్ నాయకులు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, మొగతడకల శ్రీనివాసరావు, మొగతడకల ఓం ప్రకాష్, పాకనాటి శ్రీమన్నారా యణ, శ్రీకృష్ణ యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## హొటల్లు, బార్లలో చెత్త ఎరువుగా తయారు చేయాలి

నరసాపురం,మేజర్ న్యూస్: ఇకనుండి బార్లు, రెస్టారెంట్లలో చెత్తను యాజమాన్యాలే ఎరువుగా తయారు చేసుకుని చెత్త సమ స్యను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య తెలి పారు. మంగళవారం ఆయన చాంబర్లో సూర్య ప్రతినిధితో మాట్లాడారు. మునిసిపాలిటీ నుండివస్తున్న చెత్తను వేసేందుకు అనుకూలమైన స్థలం లేకపోవడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. వ్యాపారులు, కళ్యాణ మండపాల నిర్వాహకులు, రెస్టారెంట్లు, బార్ల నుండి అధిక మొత్తంలో చెత్త వస్తుందని, కృత్రిమ ఎరువు తయారు చేసేందుకు యాజమాన్యాలు చర్యలు చేపట్టాలన్నారు.

### శ్రీ మరిడమ్మ అమ్మవారి

# దేవస్థానం వద్ద అన్నదానం

-ప్రారంభించిన డిసిసిబి చైర్మన్ తుమ్మల,ఎమ్మెల్యే రాజప్ప

పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్ : పెద్దాపురం పట్టణంలో మరిడమ్మ అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల కో-ఆ పరేటివ్ సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు తుమ్మల రామస్వామి బాబు ఆధ్వర్యంలో పెద్దాపురం పట్టణం శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానంకి విచ్చేసిన భక్తులకి సౌకర్యార్థం కొరకు సుదూర ప్రాంతాల నుండి నుండి వచ్చిన భక్తులు ఇబ్బంది పడకుండా మధ్యాహ్నం అన్నదానాన్ని ఏర్పాటు చేశారు.సోమవారం ఆలయ ప్రాంగణంలోఈ అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబులు ప్రారంభించారు. ఈ సందర్భంగా తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి దర్శనం కోసం సుదూర ప్రాంతాల నుండి ఇటు శ్రీకాకుళం అటు కృష్ణాజిల్లా నుండి ఎంతోమంది భక్తులు వస్తారని వచ్చినా ప్రతి భక్తులు ఆకలితో వెనక్కి వెళ్లకుండా ప్రతి ఒక్క భక్తుడికి కడుపునింపా లని ఆలోచనతో అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఎంతో ఇష్టమైన కార్యక్రమం పేదవాడి ఆకలితీర్చే అన్నదాన కార్యక్రమం అని అయన స్ఫూర్తితో ఈ అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది తెలియజేసారు. అదేవిదంగా పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పాల్గొని భక్తులకి అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు పోలమారాశెట్టి సతిబాబు, మండల అధ్యక్షులు దాసు శివబాబు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాదిరెడ్డి శేఖర్, జనసేన నాయకులు ఓబిలిశెట్టి గున్ని, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల్లో సంతృప్తి

మొదటిపేజి తరువాయి

రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే, అభివృద్ధిని కూడా ముందుకు తీసుకువెళ్తున్నారని, దేశంలో ఏరాష్ట్రంలో కూడా లేని విధంగా పేద ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం అందిస్తుందని, పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్‌సిలిండర్‌పథకాన్ని అందించామని,అలాగే తల్లికి వందనం పేరుతో ఇంటిలో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉన్న అంతమందికి కూడా ఒక్కొక్కరికి 13 వేల రూపాయలు తల్లుల ఖాతాలకు జమ చేశారని, త్వరలో మహిళలకు ఉచిత బస్సు, అన్నదాత సుఖీభవ పథకాన్ని కూడా అమలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి సుభాష్ వెంట మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర నాయకులు పెంకె సాంబశివరావు, తెలుగుదేశం పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీను,సీనియర్ నాయకులు చింతపల్లి వీరభద్రరావు, అమలాపురం పార్లమెంట్ కన్వీనర్ ప్రకాష్,ఆయా గ్రామాల అధ్యక్షకార్యదర్శులు,బూత్,క్లస్టర్ ఇన్చార్జిలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికా ప్రకారం ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ, హాకీ టోర్నమెంట్‌ల నిర్వహణ

మొదటిపేజి తరువాయి

షణ్మోహన్ మాట్లాడుతూ ఆగస్టు నెల ఒకటో తేదీ నుంచి 12 వరకు జాతీయ జూనియర్ మహిళల హాకీ ఛాంపియన్ షిప్, ఆగస్టు 03 నుంచి 20 వరకు ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ కాకినాడ క్రీడా మైదానం వేదికగా జరగనున్నాయన్నారు. ఒకే చోట రెండు ప్రధాన కార్యక్ర మాలు జరగనున్న నేపథ్యంలో అధికారులు బారికేడింగ్, ట్రాఫిక్ నియంత్రణ, టాయిలెట్స్, లైటింగ్, పీఏ సిస్టం, సామ్యానాలు, ట్రాన్స్ పోర్ట్, భోజన, వసతి సదుపాయాల ఏర్పాటులో ప్రణాళికా ప్రకారం పనిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. సామాన్య ప్రజలకు ఇబ్బందులు పడకుండా ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాల న్నారు. హాకీ టోర్నమెంట్‌కు సంబంధించి 30 టీములకు సంబంధి ంచి ఏయే రాష్ట్రాలకు ఏ ప్రదేశాల్లో వసతి కల్పిస్తున్నామో అక్కడ ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు స్పష్టమైన అవగాహనతో పని చేయాలన్నారు. రెండు కార్యక్రమాలకు వేరువేరుగా వైద్య బృందాలను ఏర్పాటు చేయాలన్నారు.తాగునీరు,పారిశుద్యులపై ప్రత్యేకదృష్టి పెట్టాలని జిల్లాకలెక్టర్ అధికారులకు సూచించారు. సమావేశంలో డీఆర్వో వెంకటరావు, సీపీవో పీ త్రినాథ్, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బి. శ్రీనివాస కుమార్, డీఎస్వో పీవీఎస్.రాజేష్, ఇతర శాఖల జిల్లా స్థాయి అధికారులు,హాకీ ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సలాది, పాతాళ శ్రీనివాస్‌లను ఘనంగా సత్కరించిన భారతీయ కాపుసేన

**– భారతీయ కాపు సేన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల ప్రధాన కార్యదర్శిగా పాతాళ శ్రీనివాస్ నియామకం**

**– ఇరువురు భారతీయ కాపు సేనకు మరింత పేరు తీసుకురావాలి : రాష్ట్ర అధ్యక్షులు గరగ**



**కాకినాడ రూరల్,మేజర్‌న్యూస్ :** కోరమండల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ లీగల్ అడ్వైజర్‌గా రెండోసారి నియమితులైన జనసేనపార్టీ సీనియర్ నాయకులు హైకోర్టు న్యాయవాది భారతీయ కాపు సేన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల అధ్యక్షుడు మరియు రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులు సలాది శ్రీనివాస్ బాబును, కోరమండల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులుగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన పాతాళ శ్రీనివాస్‌లను భారతీయ కాపు సేన రాష్ట్ర అధ్యక్షులు గరగ విజయ భాస్కర్ రావు (పెదబాబు) స్థానిక గైగలపాడు విడిదిల్లు గెస్ట్ హౌస్‌లో అట్టహాసంగా సన్మాన కార్యక్రమం జరిగింది. జర్నలిస్ట్ బిందాన సురేష్ సభాధ్యక్షతన భారతీయ కాపు సేన కార్యవర్గ సభ్యులతో దుస్సాల్వతో ఇరువురిని పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా రాష్ట్ర భారతీయ కాపు సేన అధ్యక్షులు పెదబాబు ఆదేశాల మేరకు పాతాళ శ్రీనివాస్‌ను ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా సలాది బాధ్యతలు అప్పగించారు. అనంతరం పెదబాబు మాట్లాడుతూ ఈ ఇరువురు భారతీయ కాపు సేన సంఘానికి మరింత సేవలు అందించి అనగారిన కాపు జాతి ఉద్ధరణకు సేవచేయాలని ఆకాంక్షించారు. అనంతరం అధ్యక్షులు పెద్దబాబును కాకినాడ సిటీ అధ్యక్షులు పిడకా శేషు, పబ్బినిడి అజయ్ పుల్ల మురళి ఆధ్వర్యంలో సీనియర్ జనసేన నాయకులు కాకినాడ సిటీ ఉపాధ్యక్షులు అడబాల సత్యనారాయణ కార్యవర్గం సాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం పాతాళ శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక కార్మిక నాయకుడిగా వంగవీటి మోహన్ రంగా ఆశయ సాధనతో పనిచేస్తానని, నాకు ఇంతటి పదవి ఇచ్చిన సలాది గరగా వారికి రుణపడి ఉంటాను అన్నారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు సలాది నాగబాబు, సలాది యూత్ మణికంఠ కార్మిక నాయకులు మాధవరపు భద్రరావు, వెలుగుబంట్ల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్న భక్తులకు అనుగుణంగా సౌకర్యాలు





**– అన్నదాన భవన నిర్మాణానికి విరాళాలు**

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయానికి వచ్చే భక్తులకు అనుగుణంగా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు అన్నారు. ఆలయంలో ప్రతి శనివారం భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పలు అభివృద్ధి పనులు చేస్తున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో భాగంగా ఆలయంలో భక్తులు స్వామివారిని దర్శించుకున్న అనంతరం బయటకు వెళ్లే మార్గంలో ఎస్కలేటర్ యంత్రం ఏర్పాటును పర్యవేక్షించారు. అన్నదాన భవన నిర్మాణానికి మంగళవారం రాజోలు మండలం పోదలాడకు చెందిన పల్లపోతు నాగేశ్వరరావు, కళావతి దంపతులు రూ.25,016లు; రావులపాలెం మండలం, కొమ్మరాజు లంకకు చెందిన కర్రీ వెంకటరెడ్డి, ఆదిలక్ష్మి దంపతులు రూ.25,116లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

# గోల్డ్ మెడల్ సాధించిన జస్వంత్‌కు మంత్రి సుభాష్ అభినందనలు



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** నేపాల్‌లోని రంగశాల స్టేడియంలో ఈనెల 11 నుంచి 15 వరకు జరిగిన ఇండో- నేపాల్ స్కూల్ స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్-2025 3 కి.మీ. విభాగం పరుగు పోటీల్లో రామచంద్రపురం విద్యార్థి మేడిశెట్టి జస్వంత్ గోల్డ్ మెడల్ సాధించిన మేడిశెట్టి జస్వంత్‌ను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రత్యేకంగా అభినందించారు. తను సాధించిన గోల్డ్ మెడల్‌తో జస్వంత్ ఆయన కోచ్ నాగార్జునతో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యంను గౌరవపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ జస్వంత్‌ను, కోచ్ నాగార్జునను దుస్సాలువతో సత్కరించి ప్రశంసించారు. అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించడం గర్వకారణమని ప్రశంసించారు. అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించి రామచంద్రపురం కీర్తిని ప్రపంచవ్యాప్తంగా రెపరెపలాడించారని అభినందించారు.

ఈ సందర్భంగా జస్వంత్ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో ఉన్న తనకు మంత్రి సుభాష్ రూ.20 వేలు ఆర్థిక సహాయం, ఇతర పోషకాహార వస్తువులు అందించారని గుర్తు చేశాడు. ఇటీవల జరిగిన12వ ఓపెన్ నేషనల్ స్కూల్ స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ పరుగు పోటీల్లో 3000 మీటర్లు విభాగంలో కూడా గోల్డ్ మెడల్ సాధించానని మంత్రికి వివరించాడు.

ఈ సందర్భంగా జస్వంత్‌ను ప్రోత్సహిస్తూ మంత్రి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యంలు జస్వంత్‌కు అభినందనలు తెలియజేసి, ప్రశంసలు కురిపించారు. అంతర్జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించి రామచంద్రపురంకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావడం పట్ల పలువురు క్రీడాకారుడు జస్వంత్ ను, కోచ్ కె.నాగార్జున ను, జస్వంత్ కుటుంబ సభ్యులను మంత్రి సుభాష్‌తోపాటు, మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, కంచుమర్తి బాబురావు తదితరులు అభినందించారు.

# నవోదయం 2.0పై విస్తృత ప్రచారం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ కాకినాడ నార్త్ పరిధిలోని సామర్లకోట మండలం, వికెఆర్ పురం గ్రామంలో మంగళవారం ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఇనస్పెక్టర్ కె.రామ్మోహనరావు ఆధ్వర్యంలో సబ్ ఇనస్పెక్టర్ ఎం.వి.వి.బి. కుమార్, గ్రామ సర్పంచ్ గొల్లపల్లి సర్వేశ్వరరావు, విఆర్‌వో డివిడిఎం సంజీవరావు కలిసి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవోదయం 2.0 పథకంపై విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆ గ్రామంలో ప్రజలు నాటు సారాయి జోలికి వెళ్ళకుండా ఇతర జీవనోపాధి కలిస్తున్నామని, అన్ని ప్రభుత్వ శాఖల సహకారం, సమన్వయంతో నాటుసారాయిని నిర్మూలించామన్నారు. అందువలన వి.కె.ఆర్.పురం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం వెంకటకృష్ణారాయపురం గ్రామాన్ని 'సారాయిరహిత గ్రామం'గా ప్రకటిస్తున్నట్లు సిఐ కె.రామ్మోహనరావు తెలిపారు.

# ఎమ్మెల్యే వనమాడిని మర్యాదపూర్వకంగా కలిసిన కొత్తూరు మదీనా మసీదు నూతన కార్యవర్గం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ రామకృష్ణారావుపేట ఇస్మాయిల్ వీధి కొత్తూరు మసీదు నూతన కార్యవర్గం ఎన్నుకోబడినది. జమాత్ పెద్దలు, యువకులు అందరి సమక్షంలో శాంతియుతంగా మదీనా మసీద్ నూతన కార్యవర్గం అధ్యక్షులుగా ఎండి షరీఫ్ కుతుబ్దిన్, కార్యదర్శి అబ్దుల్ రహమాన్ ఖాన్, ట్రెజరర్ హాజీ షేక్ అహ్మద్ వలిసా, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఎండి రఫీ యుద్దీన్, షేక్ బాబ్జి, షేక్ సాహెబ్ జానీ, షేక్ కౌసర్, ఎండి అలీషా, షేక్ షాజహాన్, ఎండి అబ్దుల్ గాలిబ్, షేక్ హుస్సేన్ బాబ్ జీ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. నూతన కార్యవర్గం మంగళవారం కాకినాడ సిటీ శాసన సభ్యులు వనమాడి కొండబాబుని మర్యాదపూర్వకంగా కలిసారు. నూతన కార్యవర్గాన్ని శాసనసభ్యులు కొండబాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఎండి ఖాన్, ఎస్.కె రహీం, ఎండి ఆన్సర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై బిజెపి ప్రచారం



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలపై బిజెపి నాయకులు ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన గ్రామాల్లో విస్తృత ప్రచారం చేస్తున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రంపచోడవరం మండలం పరిధిలోని వాడపల్లి, చెరువూరు గ్రామాలలో మంగళవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 11 సంవత్సరాల ప్రజాహిత పాలనలో దేశం సాధించిన అభివృద్ధి, పారదర్శకత, ప్రజాసేవా లక్ష్యాలను ప్రజల వద్దకు తీసుకువెళ్తూ, కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గిరిజన గ్రామాల్లో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ కార్యక్రమంలో బిజెపి నాయకులు కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు), మండల బిజెపి అధ్యక్షులు సోల్ల విశ్వ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సవిర్ల అబ్బాయి రెడ్డి, సారపు వీర ప్రతాప్ దొర, కారం చిన్నబ్బాయి దొర, పల్లాల కృష్ణారెడ్డి,చిలక రెడ్డి, కురసం వెంకన్న, వలల బుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రీ సీటు వచ్చినా...అమలుకు నో!



– విద్యాలయాల తీరుపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన
– సమస్య పరిష్కారమయ్యేవరకు బాధితులకు
అండా ఉంటామన్న ఆర్‌సిపిఐ

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** తమ పిల్లలకు ఫ్రీ సీటు వచ్చినా...అమలుకు సదరు విద్యాలయం నో చెప్పడంతో ఆ తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. సమస్య పరిష్కారమయ్యేవరకూ బాధితులకు అండగా ఉంటామని రెవిల్యూషనరీ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్‌సిపిఐ) కాకినాడ జిల్లా కార్యదర్శి శివకోటి రాజు, కమిటీ సభ్యురాలు వి.మంగ తెలిపారు.సర్పవరం విద్యానికేతన్ స్కూల్లో ఫ్రీ సీట్లు వచ్చినప్పటికీ యాజమాన్యం వారు అమలు చేయమని తేల్చి చెప్పారు, ఈ పరిస్థితి గురించి కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో రెండుసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పాలక యంత్రాంగానికి అర్జీని పరిశీలించి సమస్యను పరిష్కరించే సమయం లేకపోయింది. 22 జూలైన మరలా కలెక్టర్‌ని కలిసి తమ గోడును విన్నవించుకుందామని వచ్చినప్పటికీ వారు బిజీగా ఉండడం చేత రేపు రమ్మని చెప్పడం జరిగింది. కావున, రేపు మరల కాకినాడ కలెక్టర్‌ని కలిసే ప్రయత్నం చేస్తాము, ఈ సమస్య పరిష్కారం అయ్యేవరకు బాధితులకు అండగా ఉంటామని రెవిల్యూషనరీ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా ఆర్‌సిపిఐ కాకినాడ జిల్లా కార్యదర్శి శివకోటి రాజు, కమిటీ సభ్యురాలు వి.మంగ తెలిపారు.
ఈ సందర్భంగా ఆర్‌సిపిఐ జిల్లా కార్యదర్శి శివకోటి రాజు మాట్లాడుతూ ఇతర దేశాలలో పదవ తరగతి వరకు ఉచిత విద్యను ప్రభుత్వమే అందిస్తుందని, మన దేశంలో ఆ దిశగా చర్యలు ఎందుకు చేపట్టడం లేదని ప్రశ్నించారు. ఫీజులు భారం తగ్గించడానికి ప్రభుత్వాలు ప్రజల వద్ద పన్నులు వసూలు చేసి ఆ డబ్బుతో అమ్మ ఒడి పథకాలు అమలు చేసి ఆ డబ్బు తిరిగి ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలకు వెళ్లేలా చేస్తున్నారు, అంటే మన డబ్బుతో మనమే చదివించుకుంటున్నామా! మరి మన డబ్బుతో మనమే చదివించుకుంటున్నప్పుడు ఈ పథకాలు అమలు చేయమని ప్రైవేట్ యాజమాన్యాలు ఎలా చెపుతాయి? అంటూ నిలదీశారు. అంటే ప్రభుత్వము యాజమాన్యాలు కలిసి అమలు చేయలేమని ఈ భారాన్ని ప్రజలే భరించాలని చెప్పకనే చెబుతున్నాయి, ప్రజలు అర్థం చేసుకోవాలి. ఇలా రాయితీలు, లేక ఉచిత పథకాలు కాక, ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేసినప్పుడే శాశ్వత పరిష్కారం కనుగొనబడుతుందన్నారు. అలా చేయని పక్షంలో ఇలానే పాలకవర్గాల చుట్టూ, స్కూల్లో యాజమాన్యాలు చుట్టూ వారు చేసిన చట్టాల్ని వారినే అమలు చేయమని దేహి అని అడుక్కోవాల్సిన దుస్థితి వస్తుందన్నారు.

# లొల్ల లాకులను పరిశీలించిన గోదావరి రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ మెంబర్, సెక్రటరీ





**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కోనసీమ ప్రాంతానికి త్రాగు సాగునీరు అందిస్తున్న డెల్టాలోని లొల్లలాకులను మంగళవారం గోదావరి రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ మెంబర్ సెక్రటరీ ఆర్కె కనోడియా, సిఈ శేషుబాబు, జన వనరుల శాఖ ఎస్ఈ గోపీనాథ్, ఈఈ వేణుగోపాల్ తదితరులు పరిశీలించారు.ఈ సందర్భంగా నీటిపారుదల ఏ విధంగా జరుగుతుం దో స్వయంగా పరిశీలించారు. అనంతరం ర్యాలి లాక్ ఛాంబర్ బ్యాంక్ కెనాల్ తీరుతెన్నులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. తొలుతగా వీరు కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు గావించారు. ఈ సందర్భంగా వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అర్చకులు శేష వస్త్రాలు కప్పి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఈ సాయి మాధవ ప్రసన్న, సూపర్నెండెంట్ కుమార్ ఉన్నారు.

# శరీర అవయవాలలో మెదడు ముఖ్యం

– డాక్టర్ కామరాజు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** మన శరీరంలోని అత్యంత ముఖ్యమైన అవయవాలలో మెదడు ఒకటని ఇది కదలిక, జ్ఞాపకశక్తి, ప్రవర్తన, నిర్ణయం తీసుకోవడంలో కీలక పాత్ర పోషిస్తుందని ప్రముఖ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ బెజవాడ కామరాజు పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో ప్రపంచ మెదడు వ్యాకులత నివారణ దినోత్సవం పురస్కరించుకుని లయన్స్ క్లబ్ కాకినాడ స్టార్స్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పెరుగుతున్న నాడీ సంబంధిత రుగ్మతలపై ప్రపంచ దృష్టిని ఆకర్షించే లక్ష్యంతో 2014 నుండి జూలై 22న ప్రపంచ మెదడు వ్యాకులత నివారణ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ప్రపంచవ్యాప్తంగా వైకల్యానికి లేదా మరణాలకు నాడీ సంబంధిత రుగ్మతలు ప్రధాన కారణాలలో ఒకటన్నారు. మెదడు ఆరోగ్యం పట్ల అవగాహన ఉంటే వైకల్యాన్ని నివారించవచ్చన్నారు.ఆరోగ్యకరమైన మెదడు కోసం క్రమం తప్పకుండా ఏడు గంటల పాటు నిద్రపోవాలని, నిరాశ, ఆందోళన ఉంటే వైద్యులను సంప్రదించాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తలకు గాయాలు కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మానసిక ఒత్తిడి ఉండరాదన్నారు. మధుమేహం, బీపీలను నియంత్రణలో ఉంచాల న్నారు. ఆకుపచ్చ కూరగాయలు, బీన్స్, సముద్ర ఆహారం, గింజలు, విత్తనాలు మొదలైన ఆహార పదార్థాలను అధికంగా తీసుకోవాలని డాక్టర్ కామరాజు తెలిపారు. క్లబ్ అధ్యక్షులు ప్రసాద్ నాయుడు ఆధ్వర్యంలో డాక్టర్ కామరాజును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిమ్మకాయల వెంకటేశ్వరరావు, అడబాల రత్న ప్రసాద్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, చింతపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పీ4 లీడ్ సర్వేకు ప్రజలు సహకరించాలి

– అదనపు కమిషనర్ సుధాకర్





**కాకినాడ, మేజర్ న్యూస్ :** పేదరిక నిర్మూలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పి4 కార్యక్రమంలో భాగంగా కాకినాడ నగరంలో 1500 బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని నగర పాలక సంస్థ అదనపు కమీషనర్ కె.టి సుధాకర్ పేర్కొన్నారు. నగర పాలక సంస్థ కార్యాలయం నుండి నగరంలో గల సచివాలయ సిబ్బందితో అదనపు కమీషనర్ సుధాకర్ టెలికాన్ఫరెన్సు నిర్వహించి పి4 లీడ్ పై సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పి4 కార్యక్రమం పై సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించారు. సచివాలయ పరిధిలో ఉన్న ప్రతి కుటుంబని కలిసి ప్రభుత్వం నుంచి అందుతున్న ఇంటింటికి కుళాయి, విద్యుత్తు కనెన్లు, దీపం-2, రేషన్ సరుకులు, ఇతర సదుపాయాలు, సామాజిక పించను సక్రమంగా అందు తున్నాదా... తల్లికి వందనం, విద్యార్థి మిత్ర కిట్లు, ఇతర సంక్షేమ పథకాల వివరాలను ఏ విధంగా నమోదు చేయాలో టెలికాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కమీషనర్ కె.టి. సుధాకర్ మాట్లాడుతూ కాకినాడ నగరంలో 1500 బంగారు కుటుంబాలను నగర పాలక సంస్థ ఉద్యోగులు దత్తతను తిసుకొవడం జరిగిందని వివరించారు. అందరూ ఉద్యోగుస్తులతో పాటు సమజంలో ఉన్నత స్థితిలో ఉన్న వారు కూడా ముందుకు వచ్చి దత్తతను స్వీకరించాలని సూచించారు. పి4 లీడ్ సర్వేకు వచ్చే సచివాలయ ఉద్యోగులకు ప్రజలు సహకరించి సమాచరం అందించాలని అదనపు కమీషనర్ సుధాకర్ కోరారు. ఈ సమావేశంలో డిప్యూటి కమీషనర్ కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ, హాకీ టోర్నమెంట్‌ల నిర్వహణకై విరాళాలు

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడలో వచ్చే నెలలో నిర్వహించనున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ,హాకీ టోర్నమెంట్‌ల నిర్వహణ కోసం మంగళవారం వివిధ ప్రైవేటు సంస్థల నుంచి రూ.11లక్షల 30 వేలు విరాళం కింద అందాయని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. కాకినాడ ఎస్సారెంటి రూ.5లక్షలు, దేవి ఫిష్ రిష్ రూ.1 లక్ష, శ్రీ చైతన్య స్కూల్-50 వేలు, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల-50 వేలు, భాష్యం స్కూల్ -50 వేలు, కైట్ కళాశాల రూ.1 లక్ష, కాకినాడ రిటైల్ కిరాణా మర్చంట్ అసోసియేషన్ రూ.30 వేలు, ఏఎల్ఎస్ఎంఐ ఎక్స్పోర్ట్ రూ.50 వేలు, వనపర్తి రీజియన్ పౌల్ట్రీ ఫార్మర్స్ వెల్ఫేర్ సొసైటీ రూ.1లక్ష, బీ.ఎస్. సీతాపతి రావు రూ.1 లక్ష ఆయా సంస్థల ప్రతినిధులు మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్‌కి చెక్కులు అందజేశారు.

## ముద్రగడ ఆరోగ్యం మెరుగుకై వైసీపీ శ్రేణులు పూజలు



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** వైసిపి పిఎసి సభ్యులు మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ఆరోగ్య పరిస్థితి పై వైసీపీ శ్రేణులు పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం ఆయనని మెరుగైన వైద్య సహాయం కోసం హైదరాబాదు తరలించిన నేపథ్యంలో ఆయన ఆరోగ్యం కుదుటపడి క్షేమంగా ఇంటికి తిరిగి రావాలని కోరుతూ ఏలేశ్వరం మండలంలో వైసీపీ నేతలు అంతా దేవాలయాలు బాట పట్టారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ 12 వార్డ్ కౌన్సిలర్ సామంతుల సూర్య కుమార్ మాట్లాడుతూ మాజీమంత్రి ముద్రగడ తన అభిమానుల కోసం కార్యకర్తల కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధపడతారని అలాంటి నాయకుడు తమకు అండగా ఉండాలని ఆకాంక్షించారు. తమ ప్రియతమ నాయకుడు ఆరోగ్యంగా తిరిగి రావాలని స్థానిక పాత బస్టాండ్ వద్ద గల వరసిద్ధి వినాయక ఆలయంలో పురోహితులు మహేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి డైరెక్టర్ పైల విజయ్, కో ఆప్షన్ సభ్యులు వాగు బలరాం,మాజీ కౌన్సిలర్ వాడపల్లి శ్రీను, కావలి శ్రీను కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసుల చావు కేకలు వినిపించడం లేదా?






**– ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను**

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసుల చావు కేకలు వినిపించడం లేదా? అని నియోజకవర్గం ప్రజా ప్రతినిధులను ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను ప్రశ్నించారు. ఏజెన్సీ ప్రాంతంలో వైద్యం సరిగ్గా అందక ఆదివాసులు పిట్టల్లా రాలిపోతుంటే మీ సుపరిపాలన ఎక్కడ పోయింది? అని ఆయన దుయ్యబట్టారు. గిరిజన మహిళ మృతురాలు పార్వతి కుటుంబాన్ని ఆదివాసి సంక్షేమ పరిషత్ బృందం పరామర్శించినట్లు శ్రీను తెలిపారు. ఇటీవల రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా మృతి చెందిన కాకూరి పార్వతి స్వగ్రామం వై.రామవరం మండలం జాజిగడ్డ గ్రామానికి ఆదివాసి సంక్షేమ పరిషత్ బృందం వెళ్లి పార్వతి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. అనంతరం పార్వతి తల్లి కాకూరి విశ్వమ్మ, భర్త దుర్గాప్రసాద్‌తో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీను మాట్లాడటం జరిగింది. పార్వతి తల్లి, భర్త హాస్పిటల్లో జరిగిన సంఘటనను వైద్యులు నిర్లక్ష్యాన్ని వివరించడం జరిగింది. పార్వతి మృతి వైద్యుల నిర్లక్ష్యం వల్లనే జరిగిందన్నారు. తమకు ఏ వైద్యులపైన వ్యక్తిగత ద్వేషాలు లేవని, పార్వతి మృతి కేవలం వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే జరిగిందని ఆదివాసి సంక్షేమ పరిషత్ పూర్తి ఆధారాలతో ఉద్యమిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రంపచోడవరం శాసన సభ్యురాలికి ఆదివాసుల చావు కేకలు వినిపించటం లేదా అని ప్రశ్నించారు. తమ కూటమి ప్రభుత్వం ఇంత చేస్తుంది అంత చేస్తుందని ప్రగాల్భాలు పలుకుతూ రాజకీయ పార్టీలు ప్రచారం చేసుకోవడం జరుగుతుంది గానీ ఏజెన్సీలో సరైన వైద్యం అందక ఆదివాసులు పిట్టల్లా రాలిపోతుంటే ఆ చావు కేకలు మాత్రం పట్టడం లేదని ఆయన విమర్శించారు. ఏజెన్సీ వైద్యశాలలలో సరైన వైద్యులు లేక సరైన వైద్య సౌకర్యాలు లేక ఒకపక్క వైద్యులు నిర్లక్ష్యం కారణంగా ఆదివాసీల ప్రాణాలు గాల్లో కలుస్తుంటే నిమ్మకు నీరు ఎత్తినట్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అని ఆయన మండిపడ్డారు. ఎప్పుడు పార్టీ కోసం, ఓటు బ్యాంకు కోసం కాదని ఆదివాసీల సంక్షేమం, రక్షణపై బాధ్యత వహించాలని ఆయన సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలతో పాటు వైద్యులను నియమించడానికి చర్యలు తీసుకోలేని ఎమ్మెల్యే ఇక ఆదివాసులకి ఏం న్యాయం చేయగలరని ఆయన ఎద్దేవా చేశారు. గెలిచిన ప్రజాప్రతినిధులకు ఐదేళ్లపాటు ఆదివాసుల సంక్షేమం కనిపించదన్నారు. ఎంతోకాలంగా రంపచోడవరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రాజకీయం పులుముకుందని, దాని పర్యావసనము రోగులు పాలిట శాపంగా మారిందని, దీనివల్ల హాస్పిటల్‌లో రోగులు మృత్యువాత పడుతున్నారని, వీటిపై ఎమ్మెల్యే దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. తక్షణమే ప్రభుత్వ ఉన్నతాధికారులు, మంత్రులు తో మాట్లాడి పూర్తిస్థాయిలో వైద్యులను నియమించే విధంగా చర్యలు చేపట్టాలని, గిరిజన మహిళ మృతికి కారుకులైన వైద్యులపై క్రిమినల్ చర్యలకు ఆదేశించాలని, పార్వతి కుటుంబానికి ప్రభుత్వం నుంచి న్యాయం చేయాలని, అలాగే ఇటువంటి సంఘటనలు పునావృతం కాకుండా ఉండాలంటే బాధ్యులైన అధికారుల పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సంఘటన పై ఎమ్మెల్యే స్పందించకుంటే తమ ఉద్యమం కొనసాగుతుందని, ఎమ్మెల్యే ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివారం సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షులు నూకరాజు, డివిజన్ కోఆర్డినేటర్ పీతా ప్రసాద్, పార్వతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ మృతికి సంతాపం




**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** కేరళ మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం పూర్వ పోలిట్ బ్యూరో సభ్యులు, కేరళ అభివృద్ధి కోసం నిరంతరం కృషిచేసిన వివిఎస్ అచ్యుతానందన్ మృతికి పెద్దాపురం సిపిఎం కమిటీ తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. మంగళవారం స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నీలపాల సూరిబాబు, మండల సెక్రెటరీ డి క్రాంతికుమార్, గడిగట్ల సత్తిబాబు,రొంగల వీర్రాజు, దారపురెడ్డి కృష్ణ, కూనిరెడ్డి అప్పన్న,సిరపరపు మరిడియ్య, సుబ్బలక్ష్మి, కూనిరెడ్డి నరసింహమూర్తి, గూనూరు వెంకటరమణ, సిరపరపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరం మండలంలో పొలం పిలుస్తోంది



**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :** పెద్దనాపల్లి గ్రామంలో రైతు సేవ కేంద్రం వద్ద పోలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా హార్టికల్చర్ ఆఫీసర్ దివ్యశ్రీ మాట్లాడుతూ ఉద్యాన పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఉద్యాన పంటల సాగు విస్తరణకు మరియు బిందు తుంపర సేద్య పరికరాలు ప్రభుత్వ రాయితీ పై పొందవచ్చని తెలియజేశారు. ప్రతీ పంటను పంట నమోదు చేయించాలని కోరారు. ఆయిల్ పామ్ తోటల సాగు చేయాలని కోరారు. గ్రామ వ్యవసాయ సహాయకులు వంశీ మాట్లాడుతూ ప్రతి రైతు పంట నమోదు కచ్చితంగా చేయించుకోవాలని, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా వరి పొలానికి ఇన్సూరెన్స్ చేయించుకోవాలని,వరి గట్లపై నాటుకోవడానికి కందుల విత్తనాలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, ఆసక్తి కలిగిన రైతులు విత్తనాలు తీసుకోవాలన్నారు. ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి మాట్లాడుతూ రైతులందరూ ఉద్యాన పంటల పథకాలు సంబంధించిన అభివృద్ధి ఫలాలు అందుకోవాలని,వరికి ప్రత్యామ్నాయంగా పూల, పండ్ల పంటలను ప్రోత్సహించాలని రైతులందరూ పామాయిల్, పూల పంటలు పండించే పథకాలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు,సర్పంచ్ బుద్ధ సూర్యప్రకాష్ మాట్లాడుతూ రైతులు పూల పండ్ల మొక్కలు సాగుకు ఆసక్తి చూపాలనిఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గొల్లపల్లి బుజ్జి , బుద్ధ సూర్య ప్రకాష్ చేతుల మీదుగా కందులు ఎల్ ఆర్ జి – 52 రకం విత్తనాలు వరిగట్లపై వేసుకునుటకు ఉచితంగా రైతులకు పంపిణీ చేసినారు,ఈకార్యక్రమంలో ఏఈఓ సత్య,గ్రామ వ్యవసాయ నాయకుడు వంశీ, రాజ్ కుమార్, రైతులు సుంకర సత్యనారాయణ, మౌళి,శెట్టి సూరి బాబు తదితర రైతులు పాల్గొన్నారు.

# వీరమల్లు సినిమా విజయవంతం కోసం జన సైనికులు పూజలు



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఈనెల 24న విడుదల కానున్న హరిహర వీర మల్లు సినిమా ఘనవిజయం సాధించాలనే లక్ష్యంతో ప్రత్తిపాడు నియోజకవర్గం జనసేన నాయకులు వరుపుల తమ్మయ్య బాబు ఆధ్వర్యంలో జన సైనికులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలో నెలకొని ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారికి, స్థానికంగా పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు వరుపుల తమ్మయ్య బాబు మాట్లాడుతూ కొణిదెల పవన్ కళ్యాణ్ ఉపముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా వచ్చిన హరిహర వీరమల్లు సినిమా అఖండ విజయం సాధించాలని ఆకాంక్షతో పవన్ కళ్యాణ్ కుటుంబానికి ఆరాధ్య దైవమైన శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ఆయన చేస్తున్న సేవలు ఈ సందర్భంగా కొనియాడారు. సినిమా ద్వారా వచ్చిన ఆదాయాన్ని ప్రజా శ్రేయస్సు కోసం వెచ్చించే సహృదయుడైన పవన్ కళ్యాణ్ మరిన్ని విజయాలు సాధించే విధంగా దైవానుగ్రహం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు వరుపుల సాయికిరణ్, బద్రవరం సర్పంచి కోనపురెడ్డి సుబ్బారావు, ఏలేశ్వరం మండలం జనసేన పార్టీ ఆధ్యక్షులు కలారి శ్రీను, బీశెట్టి వాస్, కారణం రాజారావు కట్టా పండు, వరుపుల అప్పన్నపల్లి తోపాటు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిర్వాసితులను అయోమయానికి గురి చేస్తున్న అధికారులు

**– సీపియం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్**



**కూనవరం, మేజర్‌న్యూస్ :** కూనవరం మార్తా శ్రీరామమూర్తి భవనం నందు పాయం సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సిపిఎం జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ మాట్లాడుతూ పోలవరం పేరుతో ప్రయారిటి నిర్వాసిత గ్రామ ప్రజలను తీవ్ర గందరగోళానికి గురిచేస్తూ పునరావాసం తాడువయి ప్రాంతంలో చూపిస్తూ ఒకే ప్రాంతం కాకుండా 5 ఎకరాలు, 4ఎకరాలు, 3ఎకరాలు పేరుతో కుల ప్రాతిపధికిన విడదీస్తూ కానీశం పిడిఎఫ్ అర్హత కలిగిన వారి లిస్టు ఇంతవరకు పూర్తి స్థాయి రాకుండానే పునరావాసం పేరు తో నిర్వాసితులను తీవ్ర మానసిక క్షోభకు గురిచేస్తూ ప్రభుత్వానికి ప్రభుత్వ అధికారులకు బాధ్యమా. ఇకనైనా పూర్తి ఆర్ అండ్ ఆర్ పిడిఎఫ్ బహిర్గతం చేసి నిర్వాసిత ప్రజల గందరగోళానికి తెరదించాలి లేని పక్షంలో నిర్వాసితులతో సంబంధిత అధికారులను నీలాదీసే పోరాటానికి సిపిఎం పార్టీ సిద్ధంగా ఉంది అని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు, ఐ వెంకటేశ్వరావు, సీనియర్ నాయకులు నానుపల్లి వెంకటేశ్వర్లు, తలగాని నాగరాజు, మండల కమిటీ సభ్యులు తాల్లూరి శ్రీను, కర్ణాటి శ్రీనివాసరావు, బొగ్గా సుబ్బయ్య,తెల్లం తమ్మయ్య,మడెం బాబురావు, మడకం పొదయ్య, ఎంపీటీసీ ధర్ముల అమ్మాజీ, సర్పంచులు బొగ్గా రామారావు, సోడే శంకర్, బొగ్గా వెంకమ్మశాఖ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# తీర ప్రాంతంలో కాలుష్య కారక పరిశ్రమలను రద్దు చేయాలి

- అరుణోదయ విమలక్క డిమాండ్
- పిఠాపురం పురవీధుల్లో రెపరెపలాడిన ఎర్రజెండా







**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఏఐఎఫ్టియు) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 34 వ వార్షికోత్సవం సందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మహాసభ మంగళవారం పిఠాపురం పట్టణంలో స్థానిక సూర్యరాయ గ్రంథాలయం ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. కార్మికులు పెద్ద ఎత్తున ఎర్రజెండాల చేతబట్టి పట్టణంలో భారీప్రదర్శన నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి కామ్రేడ్ విమలక్క పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సూర్యరాయ గ్రంథాలయ ప్రాంగణంలో ఏఐఎఫ్టీయూ ఉమ్మడి జిల్లా అధ్యక్షు లు కుంచే అంజిబాబు అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సభను ఉద్దేశించి అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఉభయ రాష్ట్రాల చైర్ పర్సన్ విమలక్క మాట్లాడుతూ... రాష్ట్ర డిప్యూటీ సీ.ఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి పిఠాపురం నియోజకవర్గంలో తీర ప్రాంత మత్స్యకారులను రోడ్డున పడేసే కాలుష్యకారక పరిశ్రమలు నిలిపివేయాలని,తీరప్రాంతంలోని దివిస్ ఫార్మాసూటికల్ లాంటి విషతుల్యమైన పరిశ్రమల వలన వాతావరణ సమతుల్యత దెబ్బతిని ప్రజలు రోగాల బారిన పడటమే కాకుండా... మత్స్య సంపద దెబ్బతిని మత్స్యకారులు ఉపాధి దెబ్బతిని వారి కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. తీర ప్రాంతంలో హేచరీస్ కనుమరుగై అనేకమంది ఉపాధి కోల్పోతారన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ చేసే ప్రయత్నాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. అడవులలో ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే ప్రయత్నంలో భాగంగానే ఆదివాసులపై మారణ హెూమాన్ని సృష్టిస్తున్నారని, తక్షణమే ఆపరేషన్ నిలిపివేయాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల ఐక్యతతో తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఏఐఎఫ్టీయూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీకి అభినందనలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ... విద్యుత్ చార్జీలు పెంచబోమని ఎన్నికలలో హామీ ఇచ్చి అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ప్రజలను నయవంచన చేస్తుందని, ఆదానికి లబ్ధి చేకూర్చడం కోసం స్మార్ట్ మీటర్లను బలవంతంగా అమరుస్తున్నారని, తక్షణమే స్మార్ట్ మీటర్లు వేయడాన్ని ఆపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటుక బట్టీలు, చెరువులు, రొయ్యల పరిశ్రమలు, షాపింగ్ మాల్స్ , భవన నిర్మాణ కార్మికులు వంటి అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు పి.ఎఫ్, ఈ.ఎస్.ఐ, గ్రాడ్యుటి వంటి కనీస చట్టాలను అమలు చేయట్లేదని, చట్టాల అమలు కోసం కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఏఐఎఫ్ టుయు రాష్ట్ర అధ్యక్షులు కరీం భాషా మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ...44కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా కుధిస్తూ చట్టం చేశారని, ఆ చట్టాన్ని అమలు చేయడం కోసం దేశవ్యాప్తంగా విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. మోదీ మెప్పు కోసం ఏపీ ప్రభుత్వం 8 గంటల పని దినాన్ని 10 గంటలుగా పెంచారని, 138 ఏళ్ల క్రితం అమరుల రక్తం తర్పణతో, పోరాటాలతో సాధించుకున్న 8 గంటల పని దినాన్ని రద్దు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ప్రతి కార్మికునికి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, కార్మిక చట్టాల సక్రమంగా అమలు చేయాలని, గ్రామీణ ఉపాధి పథకంలో రోజు కూలి 600ఇవ్వాలని, సంవత్సరానికి 200రోజులు పని దినాలు కల్పించాలని, పని ప్రదేశాల్లో మహిళలకు మౌలిక వసతులు కల్పించాలని, వేధింపుల నుంచి రక్షణ కల్పించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, ఎర్రజెండా సైనికులు పాల్గొన్నారు.

## నాటుసారాతో మహిళ అరెస్ట్ - ఎస్సై చిన్న బాబు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** 10 లీటర్ల నాటు సారాతో మహిళను అరెస్ట్ చేసినట్లు జడ్డంగి ఎస్ఐ చిన్న బాబు తెలిపారు. మంగళవారం వారికి వచ్చిన సమాచారం మేరకు ఒకుర్తి గ్రామ శివారులో ఒక మహిళ అక్రమంగా సారాయి అమ్ముతుండగా ఎస్ ఐ చిన్న బాబు సిబ్బందితో వెళ్లి ఆమెను పట్టుకొనిఅరెస్ట్ చేసి, ఆమె వద్ద 10 లీటర్ల సారాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి నట్లు ఎస్ఐ తెలిపారు.

## రూ.37.84 లక్షలు శ్రీ మరిడమ్మ హుండీలు ఆదాయం



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసిన శ్రీ శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు. సోమవారం ఉదయం 9:00గం.లకు శ్రీ అమ్మవారి హుండీలను ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త సిహెచ్ హర్ష, జె.వి.ఓ & సహాయ కమిషనర్ మరియు సి.ఎఫ్.ఓ శ్రీ వి.వి.పల్లంరాజు, మరియు కమిటీ సభ్యులు గ్రామస్తులు,భక్తులు, భక్త మండలి సభ్యులు ఆలయ సిబ్బంది, మరియు పోలీస్, వీఆర్ఓ ల సమక్షంలో హుండీలను (46 రోజులు మధ్య కాలమునకు) తెరువగా లిరూ,37,50,460/- మరియు అన్నదానం రూ. 33,555/- వెరసి రూ. 37,84,015/-ఆదాయం సమకూరినది. దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ కే. విజయలక్ష్మి తెలిపారు.

# ఆర్ఆర్ బి హెచ్ఆర్ విద్యార్థులకు అవగాహన సదస్సు



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాలు మేరకు పిఠాపురం ఆర్ఆర్బి హెచ్ఆర్ కళాశాల విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాస్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్ధాలు దాని వల్ల కలిగే దుష్ప్రభావాలు, వాటి నివారణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, సైబర్ నేరాలు పట్ల అప్రమత్తత వాటిని బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, అదేవిధంగా విద్యార్థినిలకు గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ మరియు యాంటీ ర్యాగింగ్ వంటి అంశాలపై కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అవగాహన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కే. కేశవరావు, కాలేజీ విద్యార్థులు మరియు అధ్యాపకులు, కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు వేగనిరోధక డ్రమ్ములు ఏర్పాటు చేసిన పెరవలి పోలీస్ వారు


- రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారుల సహకారం తప్పనిసరి
- పెరవలి ఎస్సై ఎం.వెంకటేశ్వరావు



**పెరవలి,మేజర్‌న్యూస్ :** రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారుల సహకారం తప్పనిసరి అని పెరవలి ఎస్సై ఎం వెంకటేశ్వరావు అన్నారు. జూలై 22వ తేదీ మంగళవారం పెరవలి మండలంలో జాతీయ రహదారి వెంబడి ఇటీవల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ముఖ్యమైన కూడళ్లను ఆయన తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నల్లాకులవారిపాలెం గ్రామంలో జాతీయ రహదారి సెంటర్‌లో ముక్కామల వెళ్లే సెంటర్ వద్ద వేగ నియంత్రణ ఐరన్ డ్రమ్ములను ఏర్పాటు చేయించారు ఈసందర్భంగా మేజర్‌న్యూస్‌తో ఎస్ఐఎం వెంకటేశ్వరావు మాట్లాడుతూ రాంగ్ రూట్లో ప్రయాణించేవారు వారి వల్లే తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని కావున ప్రతి ఒక్కరు రహదారి నియమాలు పాటించి రాంగ్ రూట్లో ప్రయాణించకూడదని అట్లు ప్రయాణించిన వారిని పై జరిమానాలు విధిస్తామని ఆయన హెచ్చరించారు పెరవలి మండలంలో అన్నవరప్పాడు కండవల్లి నల్లాకులవారిపాలెం సెంటర్లలో ఇటీవల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని అందువల్ల ఈమూడు సెంటర్లలో వేగ నియంత్రణకు ఐరన్ డ్రమ్ములు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలియజేశారు. ఈ డ్రమ్ములు జిగ్జాగ్ పద్ధతిలో పెట్టడం వల్ల వాహనదారులు తమ వేగాన్ని కోడళ్ళ వద్ద తగ్గించుకుంటారని అందువల్ల ప్రమాదాలు జరిగే అవకాశం తక్కువ అవుతుందని ఆయన తెలియజేశారు. మోటార్ సైకిల్‌పై ప్రయాణించే వాహనదారులం దరూ హెల్మెట్లు ధరించాలని రహదారి నియమాలు పాటించాలని ఆయన కోరారు.

# కోతులు బాబోయ్ కోతులు

- పట్టించుకునే నాధులు లేరంటూ....
- బెంబేలెత్తుతున్న వాహన చోదకులు, వ్యవసాయ రైతులు



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** కోతులు బాబోయ్ కోతులు అన్నట్లు మండలంలో పలుచోట్ల కోతులు గుంపు దర్శనమిస్తుంది. పొలాల్లోనే కాదు గ్రామాల్లో ప్రజలు నివసించే గృహాల్లో సైతం కోతులు సంచరించడం సర్వ సాధారణమైపోయింది. దాంతో గ్రామాలలోని ప్రజలే కాదు వ్యవసాయ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతి సహకరించక వ్యవసాయాలు లాభసాటిగా లేకపోవడం ఒక వైపు అయితే వ్యవసాయ పంటలపై లాభాలు ఉన్నా లేకున్నా రైతులు వ్యవసాయ సాగుకు అలవాటు పడి వ్యవసాయాలు సాగు చేస్తుంటే కోతులు పంటపై దాడి చేసి నాశనం చేస్తున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. కోతులు బాధలను తట్టుకోలేక రైతులు పామాయిల్ పంటపై ముగ్గు చూపిస్తున్నప్పటికీ పామాయిల్ తోటలను సైతం పామాయిల్ కాయలను కురికి వేసి పడేసి పాడు చేస్తున్నాయని ఆవేదన చెందుతున్నారు. అప్పులు చేసి మరి వ్యవసాయం సాగు చేస్తున్నామని ప్రకృతికి, వికృతికి రైతు బలవుతుంటే చేసిన అప్పులు తీరేది ఎలాగా అని పలువు ప్రశ్ని స్తున్నారు. అంతేకాకుండా ఇక్కడ, అక్కడ అని తేడా లేకుండా గ్రామాలలో సైతం గృహాలలో కోతులు స్వయం విహారం చేస్తూ అందిన కాడికి వస్తువులను అందిపుచ్చుకుని పాడుచేస్తూ పిల్లలను, పెద్దలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని పలువురు ఆవేదన చెందుతున్నారు. గండేపల్లి మండలం తాళ్లూరు నుండి ఉప్పలపాడు పోవు రహదారిలో కోతులు గుంపు తిరగడంతో వాహన చోదకులు భయాందోళనకు గురి చెందుతున్నారు. కోతులు తమపై దాడి చేస్తాయేమోనని బెంబేలెత్తుతున్నారు. దాంతో ఒకరు గా ఆ మార్గం గుండా వెళ్లాలంటేనే చాలా భయపడుతూ వెనకాల ఎవరైనా జత దొరుకుతారేమోనని ఎదురుచూస్తూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ఆ మార్గంగా ఉండా ప్రయాణం చేసే పరిస్థితి నెలకొందని పలువురు ఆందోళన చెందుతున్నారు. ఈ కోతుల మంద ను అరికట్టేది ఎవరు? వీటిని నివారించేందుకు ఎవరైనా అధికారులు ఉన్నారా లేదా అన్న ప్రశ్నలు ప్రజల్లో కలుగుతున్నాయి. ఒకవేళ అధికారులు ఉంటే ఈ సమస్య నుండి గట్టెక్కించాలని పలువురు కోరుతున్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో జాతీయ పతాక దినోత్సవం

**- ప్రతి పౌరుని గుండెల నిండా దేశభక్తి ఉండాలి**
**- డాక్టర్ అడ్డాల సత్యనారాయణ**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల జాతీయ సేవా పథకం, కాకినాడ ఐడిఏ సంయుక్త ఆధ్వర్యంలో భారత జాతీయ పతాక దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. 1947 ఆగస్టు 15న బ్రిటిష్ వారి నుండి భారతదేశం స్వాతంత్ర్యం పొందటానికి కొన్ని రోజుల ముందు, 1947 జూలై 22న జరిగిన రాజ్యాంగ సభ సమావేశంలో భారత జాతీయ జెండాను ప్రస్తుత రూపంలో ఆమోదించారు.
ఈ సందర్భంగా పతాక రూపకర్త, స్వాతంత్ర సమరయోధులు పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకినాడ ఐడిఎ కార్యదర్శి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ త్రివర్ణ పతాకం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని , ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితం మన మువ్వన్నెల జెండా అని అన్నారు. ప్రతి పౌరుడు గుండెల నిండా దేశభక్తి కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ స్వాతంత్ర వీరుల జీవిత రాధలను చరిత్రను విద్యార్థులు తెలుసుకోవాలని, దేశభక్తితో మెలగాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన మరియు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన విద్యార్థులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నలమిల్లి శేషారెడ్డి, డిగ్రీ మరియు పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ , ఇంచార్జ్ మూర్తి, ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, డి.అశ్విని మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# విత్తనశుద్ధి ద్వారా తెగుళ్లను అరికట్టవచ్చు

**- పిఠాపురం వ్యవసాయ శాఖ అధికారిణి పి.స్వాతి**
**- చిత్రాడ గ్రామంలో పొలం పిస్తుంది కార్యక్రమం**

**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** బీజామృతం లేదా సుడోమోనాస్‌తో విత్తన శుద్ధి చేయడం ద్వారా విత్తనం ద్వారా వచ్చే తెగుళ్లు అరికట్టవచ్చని పిఠాపురం వ్యవసాయ శాఖ అధికారిణి పి.స్వాతి అన్నారు.పిఠాపురం మండలం చిత్రాడ గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ... రైతులు సార్వ నారుమడులలో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలు గురించి వివరించారు. రైతులు నారుమడులు వేసి ఊడ్చుటకు కొంత ఆలస్యం అవుతున్నందున వెదజల్లు పద్ధతిలో కూడా సార్వా సాగు చేపట్టాలని సూచించారు. జీవన ఎరువులు వలన భూమికి జరిగే ఉపయోగం అని, అవి రైతు సేవా కేంద్రాలలో రాయితీపైన లభ్యమవుతున్నాయన్నారు. మండల వ్యవసాయ అధికారి వై వి.గంగాధర్ మాట్లాడుతూ... రైతులకు వరిగట్ల మీద వేసుకోవడానికి కందులు, మరియు మెరక భూములలో వేసుకునుటకు మినుము మరియు రాగులు మిని కిట్స్ 100 శాతం రాయితీపై రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీ చేయడం జరుగుతు ందని, ఆసక్తిగల రైతులు రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించాలని



తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సునీత, వ్యవసాయ విస్తరణ అధికారులు సూర్యనారాయణ మూర్తి,రమ్యగ్రామ వ్యవసాయ సహాయకురాలు అశ్విని మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఈశ్వరరావు, అప్పనబాబు, రైతులు సూర్యనారాయణ, వెంకట్రావు, మాధవరావు మొదలగు వారు పాల్గొన్నారు.

# పిఎంపి, ఆర్.ఎం.పిల సేవలను గుర్తించిన ప్రభుత్వం - వి.నాగేశ్వరరావు



**- అత్యవసర సమయంలో పీఎంపీ,**
**ఆర్.ఎం.పిల సేవలు అభినందనీయం - డా.మాధవరావు**

**అనపర్తి, మేజర్ న్యూస్ :** గ్రామాల్లో ప్రజలకు ప్రాథమికంగా వైద్య సేవలందించే పీఎంపీల సేవలను ప్రభుత్వం గుర్తించిందని, పీఎంపీలకు తగిన ప్రధాని ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటుందని అనపర్తి బిక్కవోలు మండలాల అధ్యక్షులు వాసంశెట్టి నాగేశ్వరరావు అన్నారు. ఎవరి మండలంలో వారి పేర్లను నమోదు చేసుకోవాలని కమ్యూనిటీ పారా మెడికల్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్) రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు అన్నారు. మంగళవారం అసోసియేషన్ తూర్పుగోదావరి జిల్లా అనపర్తి, బిక్కవోలు మండలాల ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు వాసంశెట్టి నాగేశ్వరరావు అధ్యక్షతన మండలంలోని పొలమూరు శ్రీదేవి ఫంక్షన్ హాల్ నందు వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు,సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశ ంలో ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు మాట్లాడుతూ పీఎంపీ, ఆర్ఎంపీల సేవలను ప్రభుత్వం వినియోగించు కొనుటకు మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు టీడీ జనార్దన్ చొరవతో ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పీఎంపీ వారి పేర్లను మండల కమిటీ వారికి అందజేయాలని సూచించారు. తొలుత జరిగిన వైద్య విజ్ఞాన అవగాహన సదస్సులో కాకినాడ కు చెందిన మెడికవర్ హాస్పిటల్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ మాధవరావు ఎముకలకు సంబంధించిన ఇబ్బందులు గురించి, అత్యవసర ట్రామా కేసుల్లో పీఎంపీలు అందించే ప్రథమ చికిత్స అభినందనీయమని అన్నారు. ఈఎన్టీ వైద్యురాలు డాక్టర్ నిఖితా రెడ్డి మాట్లాడుతూ చెవి,ముక్కు,గొంతు కు సంబంధించిన రుగ్మతలను చక్కగా వివరించారు. వర్షాకాలంలో ఎక్కువగా ఇబ్బంది పడే సైనసైటీస్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పి దేవానందం, మండల కార్యదర్శి డిసాయిరామారెడ్డి, కోశాధికారి నీలంశెట్టి శ్రీనివాస్,ఎన్ఎస్ చలం,కే సత్యనారాయణ,పి బాల సుబ్రహ్మణ్యం, కేఎస్ఎన్ మూర్తి, పీటీఎల్ నారాయణ, బాబ్జీ, పరంశెట్టి శ్రీనివాస్, తిరుపతి శ్రీనివాస్‌లతో పాటు సభ్యులు పాల్గొన్నారు. అనంతరం వైద్యులను సభ్యులు ఘనంగా సత్కరించారు.

# పాడా డైరెక్టర్‌గా ఎన్‌వివి సత్యనారాయణ



**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** పిఠాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (పాడా) డైరెక్టర్‌గా ఎన్.వి.సత్యనారాయణ మంగళవారంబాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు పాడా డైరెక్టర్‌గా పనిచేసిన ఏ.చైత్ర వర్షిణి వ్యక్తిగత కారణాల రీత్యా శెలవు పెట్టి యున్నందున వారి స్థానములో హౌసింగ్ డైరెక్టర్ కాకినాడ వారిని పూర్తి అదనపు బాధ్యతలతో నియమిస్తూ జిల్లా కలక్టర్ ఉత్తర్వులు జారీచేశారు. నూతన డైరెక్టర్‌గా నియమితులైన ఎన్.వి.వి. సత్యనారాయణ పాడా పీడీగా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.

# ముత్తూట్ గోల్డ్ పాయింట్ కొత్త కేంద్రంతో ఆంధ్రప్రదేశ్‌లో పాదముద్రను విస్తరించింది





**కాకినాడ, జూలై 22, 2025:** 138 సంవత్సరాల పురాతన వ్యాపార దిగ్గజం ముత్తూట్ పాపచన్ గ్రూప్ (ముత్తూట్ బ్లూ అని కూడా పిలుస్తారు) యొక్క స్వర్ణ విభాగమైన ముత్తూట్ ఎగ్జిమ్ (పి) లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్ లోని కాకినాడలో తన నూతన గోల్డ్ పాయింట్ సెంటర్ ను ఘనంగా ప్రారంభించినట్లు సగర్వంగా ప్రకటించింది. కొత్త ముత్తూట్ గోల్డ్ పాయింట్ వ్యూహాత్మకంగా ముత్తూట్ గోల్డ్ పాయింట్, డోర్ నెం:36-4-40, ఆదిత్య హెూమ్స్, గ్రౌండ్ ఫ్లోర్, టెంపుల్ స్ట్రీట్, తనిష్క్ జ్యువెలరీ పక్కన, కాకినాడ, ఆంధ్రప్రదేశ్ - 533001లో ప్రారంభించబడింది.
ఇది భారతదేశంలో ముత్తూట్ ఎగ్జిమ్ యొక్క 52 వ గోల్డ్ పాయింట్ సెంటర్ మరియు ఆంధ్రప్రదేశ్ లో 5 వ శాఖ.ఆంధ్రప్రదేశ్ లోని కాకినాడలో ఈ గోల్డ్ పాయింట్ సెంటర్ ప్రారంభం కావడం స్థానిక ప్రజల ఆర్థిక జీవితాల్లో పెనుమార్పులకు నాంది పలకనుంది. విశ్వసనీయమైన, పారదర్శకమైన ఈ కేంద్రం ద్వారా వారు తమ బంగారు ఆభరణాలను నగదు చేసుకోవడంతో పాటు వారికి ఆర్థిక సేవలను మరింత అందుబాటులోకి తీసుకురానున్నారు. ముత్తూట్ ఎగ్జిమ్ యొక్క గోల్డ్ పాయింట్ సెంటర్లు పారదర్శకత మరియు కస్టమర్ నమ్మకం పట్ల వారి నిబద్ధతకు ప్రసిద్ధి చెందాయి. ఈ కేంద్రాల్లో, వినియోగదారులు తమ పాత మరియు ఉపయోగించిన బంగారు ఆభరణాలను న్యాయమైన మరియు ఖచ్చితమైన విలువ పొందుతారనే హామీతో విక్రయించవచ్చు. మొత్తం ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుంది, వినియోగదారులు విలువ కట్టడానిని ప్రత్యక్షంగా చూడవచ్చు. రూ.10,000 వరకు విలువ చేసే బంగారానికి తక్షణ నగదు చెల్లింపులు మరియు అధిక విలువకు ఐఎంపీఎస్, నెఫ్ట్ లేదా ఆర్టీజీఎస్ ద్వారా ప్రాసెస్ చేయబడతాయి, ఇది అంతరాయం లేని మరియు నమ్మదగిన లావాదేవీ అనుభవాన్ని నిర్ధారిస్తుంది.ముత్తూట్ పప్పచన్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మరియు ముత్తూట్ ఎగ్జిమ్ మేనేజింగ్ డైరెక్టర్ థామస్ ముత్తూట్ మాట్లాడుతూ, "కాకినాడలో ఈ గోల్డ్ పాయింట్ సెంటర్ ప్రారంభించడం మా వ్యూహాత్మక విస్తరణ ప్రణాళికలలో భాగం, మరియు నగర ప్రజలకు అత్యంత పారదర్శకత, నిష్పాక్షికత మరియు సమర్థతతో సేవలందించడానికి మేము ఎదురు చూస్తున్నాము. సంవత్సరాలుగా మేము నిర్మించిన విశ్వసనీయత మరియు విశ్వాసం కోసం వినియోగదారులు మమ్మల్ని ఎంచుకుంటారు మరియు మా వ్యాపారం యొక్క ప్రతి అంశంలో ఈ విలువలను నిలబెట్టడానికి మేము కట్టుబడి ఉన్నాము. ఈ కొత్త కేంద్రం వినియోగదారులు తమ బంగారాన్ని విక్రయించడానికి మరియు వారి ఆస్తులకు ఉత్తమ విలువను పొందేలా చూడటానికి సురక్షితమైన, ఇబ్బంది లేని ప్రక్రియను అందిస్తుంది ".
ముత్తూట్ ఎగ్జిమ్ సిఇఒ శ్రీ కేయూర్ షా మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్ అంతటా మా ప్రయాణంలో కాకినాడ ఒక ముఖ్యమైన మైలురాయి. ఇది రాష్ట్రంలో మా నాల్గవ గోల్డ్ పాయింట్ సెంటర్ కావడంతో, భారతదేశం అంతటా స్థిరమైన బంగారు రీసైక్లింగ్ పర్యావరణ వ్యవస్థను నిర్మించాలనే మా దార్శనికతను సాకారం చేసే దిశగా మేము గణనీయమైన అడుగు వేస్తున్నాము.
మాపై ఉంచిన నమ్మకానికి మేము కృతజ్ఞులం మరియు కాకినాడ ప్రజలకు వారి బంగారాన్ని రీసైకిల్ చేయడానికి సురక్షితమైన, శాస్త్రీయ మరియు పారదర్శక మార్గాన్ని అందించడానికి సంతోషిస్తున్నాము ".

# ప్రయాణికులకు ఇబ్బందులు





- రోడ్డు చెంతనే కొబ్బరి గుట్టలు
- ప్రయాణికులకు అంతరాయంగా చిరు వ్యాపారాలు
- పట్టించుకోని అధికారులు

**కొత్తపేట, మేజర్ న్యూస్ :** రహదారి వెంబడి ఉన్న స్థలాలు కబ్జాకు యథేచ్ఛగా గురవుతున్నాయి. మండలంలోని పలివేల నుండి అమలాపురం వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉన్న ఇరిగేషన్,ఆర్ అండ్ బి కి చెందిన ఖాళీ స్థలాల్లో ఖండ్రిగ గ్రామం సమీపంలో చిన్న చిన్న దుకాణాలు,ఇతర వ్యాపారాలు నిర్వహణ వల్ల రోడ్డు మరింత ఇరుకుగా మారింది.ఆయా దుకాణాల్లో కొనుగోళ్ల నిమిత్తం వచ్చే వారు తమ వాహనాలను రోడ్లపై పార్కింగ్ చేస్తున్నారు.అంతే కాకుండా దేగలవారి పాలెం వంతెన సమీపంలో రోడ్డుకు ఇరువైపులా కొబ్బరి కాయలు గుట్టలగుట్టలుగా ఉండడంతో ప్రయాణికులు,పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.రహదారి చెంతనే వంతెన ఉండడంతో కొంచెం ఇబ్బంది కరంగా ఉన్నప్పటికీ అదే ప్రాంతంలో భారీ వాహనాలను రోడ్డుపై నిలిపి కొబ్బరి ఎగుమతులు చేస్తున్నారు.అదే సమయంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడడమే కాకుండా,ఏదైనా వాహనం ఎదురుగా వస్తున్నప్పుడు కనీసం తప్పుకునేందుకు వీలు లేకుండా ఇష్టానుసారంగా కొబ్బరి కాయల గుట్టలు ఉన్నాయంటూ వాపోతున్నారు.దీంతో ఆ మార్గంలో వెళ్లే వారు ఎప్పుడూ ప్రమాదాలు జరుగుతాయో అని భయాందోళన గురిఅవుతున్నారు.నిత్యంఈమార్గంలో అధికారులు, రాజకీయ నాయకులు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ పట్టించుకోక పోవడంతో స్థానికుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.వాహనాలు రాకపోకలతో ట్రాఫిక్ సమస్య జటిలంగా మారింది. దీనికి తోడు అగ్నికి ఆజ్యం పోసినట్లుగా కొంతమంది వ్యాపారులు ఆక్రమణలు వలన రహదారులు,అంతర్గత రోడ్లు కుచించుకుపోయాయి.ప్రధానంగా పలివేల నుండి గోలకోటి వారిపాలెం వరకు రహదారికి ఇరువైపులా ఈ సమస్య నెలకొంది.ఇంత జరుగుతున్న సంబంధించిన అధికారులు తమకేమి తెలియనట్లు వ్యవహరించడం గమార్హం.ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా ఉన్నా అడ్డంకులని తొలగించాలని కొరుతున్నారు.

## వ్యవసాయ శాఖ మల్లిసాల, కాండ్రేగుల గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**జగ్గంపేట,మేజర్న్యూస్ :** పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని ఆధునిక వ్యవసాయ పద్ధతులను ఆవలంబించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు జి. శ్రీనివాస్ పిలుపునిచ్చారు.మంగళవారం జగ్గంపేట మండలం మల్లి శాల, కాండ్రేగుల గ్రామలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్ నరసింహ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు జి. శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద ప్రతి ఒక్క రైతు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని,అలాగే ప్రతికౌలు రైతుకూడా తప్పనిసరిగా కౌలు కార్డులు తీసికోవాలని సూచించారు.దమ్ములో వేసుకోవలసిన ఎరువుల గురించి రైతలకు వివరించారు.రైతులకు గట్ల మీద వేసుకోవడానికి కంది విత్తనాలు పంపిణీ చేస్తున్నం అన్నారు. గ్రామాల్లో రైతు సేవా కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి శ్రీ వల్లి, క్లస్టర్ ఇంచార్జ్ పైడిపాల సూరిబాబు, మల్లిశాల సర్పంచ్, సర్వసిద్ధి లక్ష్మణరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుమ్మల అనంతలక్ష్మి, సియా దుల పెద్దకాపు, వ్యవసాయశాఖ గ్రామాధికారులు, మల్లిసాల,కాండ్రేగుల గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ‘ఆదిత్య’లో జాతీయ పతాక దినోత్సవం






**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల జూలై 22వ తేదిన జాతీయ పతాక దినోత్సవం ఘనంగా జరుపుకున్నామని కళాశాల ప్రిన్సిపాల్ కరుణ తెలిపారు.ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ ఈ రోజున భారత జాతీయ జెండాను రాజ్యాంగ సభ ఆమోదించిన జ్ఞాపకార్థంగా జరుపుకుంటారు. బ్రిటిష్ ఆదిపత్యం నుండి భారతీయ ప్రజల గౌరవం మరియు స్వేచ్ఛను దేశ జెండా నిలబెట్టింది. భారత జాతీయ జెండాలోని ప్రతి రంగుకు ఒక ముఖ్యమైన అర్థం ఉంది, ఇది దేశ విలువలు మరియు ఆకాంక్షలను ప్రతిబింబిస్తుంది. మన మువ్వన్నెల జాతీయ జెండాను రూపొందించింది పింగళి వెంకయ్య అనే విషయం తెలిసిందే. నిజానికి ఈ జెండాను ఆయన 1921లో రూపొందించారు అని తెలియజేశారు. ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కరుణ మాట్లాడుతూ ఈ జెండా స్వాతంత్రోద్యమ కాలంలో ప్రతి భారతీయుని చేతిలో ఉండేది. జెండా చేతపట్టుకుని బ్రిటిష్ పాలకులపై భారత ప్రజలు తిరుగుబాటు చేశారు. ఈ జెండాకు కొన్ని మార్పులు చేసి అధికారికంగా మన దేశ జెండాగా ప్రకటించిన సంవత్సరం 1947 ఢిల్లీలో 22 జూలై రాజ్యాంగ సభ్యుల సమావేశంలో పండిట్ జవహార్‌లాల్ నెహ్రూ స్వతంత్ర భారతదేశం కోసం జెండాను స్వీకరించాలని ప్రతిపాదించారు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగశ్రీకాంత్ ఎన్.ఎస్. ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ ఎమ్.శ్రీనువాస్ రావు, అసిస్టెంట్ పోగ్రాం ఆఫీసర్ కె.నవ్య, మరియు ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు

**కాకినాడ, మేజర్ న్యూస్ :** జిల్లా సహకార అధికారి వారి కార్యాలయం, కాకినాడ నందు సమాచార హక్కు చట్టం 2005పై మంగళవారం జిల్లా సహకార అధికారి బి.శ్రీనివాస రెడ్డి ఆద్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించినారు. ఈ అవగాహన సదస్సులో జిల్లా సహకర ఆడిట్ ఆఫీసర్, విభాగ సహకార అధకారి కాకినాడ మరియు జిల్లా సహకార శాఖ సిబ్బందికి జిల్లా సహకార అధికారి బి.శ్రీనివాస రెడ్డి సమాచార హక్కు చట్టం 2005పై అవగాహన కల్పించినారు.

## మురారిలో పొలం పిలుస్తోంది



**గండేపల్లి, మేజర్న్యూస్ :** గండేపల్లి మండలం మురారి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి శ్రీ రెడ్ల శ్రీరామ్ అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం అయినది ఈ కార్యక్రమంలో డిఆర్సి ఏడిఏ బుల్లి బాబుగారు మాట్లాడుతూ మురారి గ్రామంలో వరి పంటలో ఎరువులు యజమాన్యం గురించి వివరించి,ఎం ఓపిని ఆకరి దమ్ములో వేసుకుంటే, ఒక 20రోజులు వరుకు ఎటువంటి పురుగు మందులు వాడనవాసారం లేదు, అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్ శ్రీరామ్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకంలో అర్హత జాబితాలో ఎవరైనా లేకపోతే వారి యొక్క డేటాను గ్రీవెన్స్ రూపంలో తీసుకుని పరిష్కరిస్తామని తెలియజేశారు అంతేకాక కౌలు రైతులు కౌలు గుర్తింపు కార్డులను తక్షణమే చేయించుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రైతులకు 100% రాయితీతో వచ్చిన కందులు మరియు మినుము విత్తనాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఏఈఓ పి చంద్రమౌళి, బిఏఏ, రేణుకా దేవి మరియు రైతులు పాల్గొన్నారు

## విద్యార్థుల సమగ్రాభివృద్ధికి క్షేత్ర స్థాయి పర్యటనలు దోహదం : ఒమ్మి రఘురామ్

- ఫైర్ స్టేషన్‌ని సందర్శించిన వివేకానంద విద్యార్థులు



**జగ్గంపేట,మేజర్న్యూస్ :**క్షేత్ర స్థాయి అవగాహన కల్పించడంలో భాగంగా జగ్గంపేట శ్రీ స్వామి వివేకానంద విద్యాసంస్థల విద్యార్థినీ విద్యార్థులు జగ్గంపేట నియోజకవర్గ కేంద్రంలో ఉన్న ఫైర్ స్టేషన్ ని సందర్శించి అగ్నిమాపక వ్యవస్థ పనితీరు, నిర్వహణ గురించి అవగాహన కల్పించుకున్నారు. ఫైర్ స్టేషన్ అధికారి చల్లా అనిల్ కుమార్ విద్యార్థులకు పలు అంశాలను ప్రాక్టికల్ గా చేసి చూపించి అవగాహన కల్పించారు.విద్యార్థులు పలు ప్రశ్నలు అడిగి వారికి కలసిన అవగాహనను పొందినారు.ఫైర్ స్టేషన్ కి ఫైర్ జరిగినప్పుడు ఎలా సమాచారం వస్తుందో, వచ్చిన సమాచారాన్ని వారు ఏరకంగా స్పందిస్తారో, ప్రమాదం జరినప్పుడు 101 ఎలా పనిచేస్తుందో, ఫైర్ ఇంజిన్ పని చేసే విధానం అందులో ఉన్న వివిధ పరికరాలు తదితర విషయాలు,ప్రమాదకర వాయువులను ఎలా గుర్తించే విధానం మరియు వాటిని నియంత్రించే విధానం, ఫైర్‌ని నియంత్రించేటప్పుడు అనుసరించే ప్రోటోకాల్స్, అగ్ని ప్రమాదం జరగకుండా తీసుకునే ముందస్తు చర్యలు, జరిగిన తరువాత ఎలా నియంత్రించాలో తదితర ఎన్నో విషయాలు విద్యార్థులు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ స్టడీ టూర్ ని విద్దేశించి సంస్థ ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ ఒమ్మి రఘు రామ్ మాట్లాడుతూ పిల్లల సమగ్ర అభివృద్ధికి, వ్యకిగత పరిమితికి, వ్యవస్థల పట్ల అవగాహనకు,సమాజం పట్ల వారి భాధ్యతను పెంచడానికి ఈ స్టడీ టూర్స్ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. సహకరించిన ఫైర్ స్టేషన్ అధికారులకు, సిబ్బందికి కృత్ఞతలు తెలియజేసారు.ఈ పర్యటనలో వివేకానంద సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.